


మనం

నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం । 3 । సెప్టెంబర్ట్ । 2023 । పేజీలు : 9


## మహిళలను వేధిస్తే కఠిన చర్యలు తప్పవుఃఎస్పీ



**సూర్యాపేట సెప్టెంబర్ 02 మనం ప్రతినిధిః** మహిళలను వేదిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ అన్నారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో భరోసా సెంటర్, ఎఎస్పీ నాగేశ్వ్రరావు, డీఎస్పీల ఆధ్వర్యంలో మహిళా రక్షణ చట్టాల అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... పని చేసే చోట మహిళలకు దక్కాల్సిన గౌరవం సముచిత స్థానం కల్పించాలని, అలాగే వేధింపులకు గురవుతున్న మహిళలు ధైర్యంగా పిర్యాధు చేయాలని, దీనికోసం వేధింపుల నియంత్రణకు సంబంధించి రాష్ట్ర పోలీస్ మహిళ శిశు సంక్షేమం విభాగం ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ విభాగాలలో షీటీంలను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. అనంతరం నూతన పోలీస్ కార్యాలయానికి పాత కార్యాలయం నుండి పోలీస్ సామాగ్రి, కంప్యూటర్, ఫైల్స్, టెబుల్స్ అన్ని శాఖలను వెంటనే తరలించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు నాగభూషణం, ప్రకాశ్, రవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ నమోదు పై ప్రత్యేక దృష్టిని పెట్టాలిః కలెక్టర్



**సూర్యాపేట సెప్టెంబర్ 02 మనం ప్రతినిధిః**
జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కును కల్పించాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ అధికారులను ఆదేశించారు. శనివారం అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన ఎన్నికల నిర్వహణ లో భాగంగా సమావే శం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ....... వచ్చిన 6, 7, 8 ధరఖాస్తులపై విచారణ జరిపి సత్వర చర్యలు చేపట్టాలని సూచించారు. ఎపిక్ కార్డుల జారీ, ఓటర్‌కు నేరుగా అందేలా చూడాలన్నారు. జిల్లాలో స్వీప్ కార్యక్రమాలు ఎక్కువగా నిర్వహించాలని, రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు బూతుల వారిగా బిఎల్ఏ లా నియామక వివరాలను అందించాలని కోరారు. జిల్లాలో కొత్తగా 33 పోలింగ్ కేంద్రాలు చేపట్టామన్నారు. ప్రజా ప్రతినిధులు, ఎన్నికల సిబ్బంది బిఎల్ఓ సవరణ జాబిత ఎన్నికల సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు చకిలం రాజేశ్వ్రరావు, సవరాల సత్యనారాయణ, నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, అబిద్, ఫరీద్ అహ్మద్, తదిత రులు పాల్గొన్నారు.

## రాజకీయంగా ఎదుర్కోలేక జానయ్యపై అక్రమ కేసులు

సాయుధ పోరాటల నేలపై దొరల ఆగడాలను సహించేదిలేదు
ఒకే రోజు పది కేసులను ఎఫ్ఐఆర్ చేయడం పోలీసులకు ఎలా సాధ్యం
బడుగుబలహీన వర్గాలు అణగదొక్కడానికే ఇలాంటి చర్యలు
వట్టెపై నమోదైన కేసులను వెంటనే కొట్టివేయాలి
మంత్రి వైఖరిని ప్రజా క్షేత్రంలో ఎండగడతాం
రాష్ట్ర యాదవ విద్యావంతుల వేదిక అధ్యక్షుడు చలకాని వెంకట్ యాదవ్



**సూర్యాపేట సెప్టెంబర్ 02 మనం ప్రతినిధిః** ఉమ్మడి జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్ రాజకీయంగా ఎదుగుతున్నాడనే దురుద్దేశంతో రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అక్ర మకేసులు బనాయించి వేదిస్తున్నాడని, ఇందులో భాగంగానే ఒకే రోజు 74 పిర్యాధులు రావడమేంటాని యాదవ విద్యావంతు వేదిక అధ్యక్షుడు చలకాని వెంకట్ యాదవ్ ప్రశ్నించారు. శనివారం జిల్లా కేంద్రంలోని వట్టె జానయ్య నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...... పోలీసులు అధికార పార్టీకి తొత్తులుగా మారి కేసులు చేయడమేంటాని, కనీసం ఒక కేసుపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలంటే దీనిపై క్షుణ్ణంగా పరిశీలించి కేసును నమోదు చేయడం జరుగుతుందని, అలాంటిది అధికార బిఆర్ఎస్ పార్టీ మంత్రి ప్రోద్భలంతో ఒకే రోజు 10 కేసుల్లో వట్టె జానయ్య ఎఫ్ఐఆర్ నమోదు చేయడం పోలీసుల వైఖరికి ఇక్కడే అద్దం పడుతుందని విమర్శించారు. ఆగస్టు 25వ తేదిన హైదారాబాద్‌లో జరిగిన యాదవమహాసభలో వట్టె జానయ్య యాదవ్ ప్రసంగించాడని, దీనిని మర్చిపోయి అదే రోజు జానయ్య తమ భూములను లాక్కున్నాడంటు బాధితులు పిర్యాధు చేయడం చోశనీయమన్నారు. తొమ్మిది సంవత్సరాలు మంత్రి జగదీష్‌రెడ్డికి కుడిభుజంలా ఉన్న వట్టె జానయ్య రాత్రికి రాత్రే కబ్జాకోరు ఎలా అయ్యాడో ప్రజలకు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. తెలంగాణ సాయుధపోరాటం నడిచిన ఈ నేలలో బడుగుబలహీన వర్గాల అభివృద్ధి కోసం వట్టెజానయ్య పోరాటం చేస్తుంటే అగ్రకుల నాయకులు తొక్కేస్తున్నార న్నారు. ఒక బిసీ కులానికి చెందిన వ్యక్తిని ఎదగనీయకుండా మంత్రి తన అధికార బలంతో చిత్రహింసకు గురి చేస్తున్నారని, గ్రామంలో పదుల సంఖ్యలో ఉన్న అగ్రకులాలు రాజ్యాధికారం ఏలుతుంటే 50 శాతం కంటే ఎక్కువ ఉన్న బిసి,ఎస్సీ, ఎస్టీలు తమ వాట తెల్చుమని కొట్లాడినందుకే మంత్రి ఇది జీర్ణించుకోలేక తమ బిసి వర్గాలలో చిచ్చుపెడుతూ, తమ యాదవ సామాజిక వర్గంనుండే కొందరిని ఉసిగొలుపుతున్నారని దుయ్య బట్టారు. కొన్ని పత్రికలు, చానళ్లు పనికట్టుకుని నయానయిం అంటు ప్రచారం చేయడం సిగ్గు చేటని, నరహంతుకుడు నయింతో జానయ్య పోల్చుడాన్ని చూసి ప్రజలు అస్యహించుకుంటున్నారని, అసలు నయిాం ఎవరో ప్రజలకు తెలసునని అన్నారు. జానయ్య పై వేలు పడిన ఓర్చుకునేదిలేదని, ఇకనైన మంత్రి ఇలాంటి అప్రజాస్వామిక చర్యలను ఆపివేయాలని కోరారు. నిజంగా వట్టె జానయ్య భూ అక్రమణకు పాల్పడితే మేముకూడ సహించమని, దీనికి న్యాయస్థానాలు ఉన్నాయి, అంతేకానీ రాజకీయ దురుద్దేశ్యంతో జానయ్య అణగదొక్కాలని చూస్తే యాదవ సమాజం రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. అనంతరం జానయ్య కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు అచ్చ్యుత యాదవ్, సాదం బల రాం యాదవ్, శేషు యాదవ్, మల్లికార్జున్ యాదవ్, వేణు, వెంకట్, న్యాయవాధుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నోముల సైదులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ నమోదు ప్రత్యేక శిబిరాలను

### – జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి



**భువనగిరి, సెప్టెంబర్ 2 (మనం న్యూస్):** 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందాలని, ఓటరు నమోదు కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ప్రజలను కోరారు. శనివారం నాడు ఆయన తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 66, 67 పోలింగ్ కేంద్రాలను పరిశీలించి ప్రత్యేక ఓటరు నమోదు నిర్వహణ తీరుతెన్నులను, ఓటరు జాబితాలను, రిజిస్టర్లను తనిఖీ చేసి, ఓటర్ల నమోదు, మార్పులు చేర్పుల వివరాలను, ఇప్పటి వరకు ఎంత మంది కొత్త ఓటర్లు నమోదు చేసుకున్నదీ, ఫారమ్ – 6, 8 ఎన్ని వచ్చాయని పరిశీలించారు. తొలగించిన లిస్ట్ మళ్ళీ ఒకసారి పరిశీలించాలని, ఎవరైనా మరణించిన వారు ఉంటే వారి కుటుంబ సభ్యులతో డెత్ సర్టిఫికెట్ తీసుకొని ఫామ్ 7 ద్వారా దరఖాస్తు తీసుకోవాలని, రిమార్కులు వివరంగా రాసి తొలగింపు కోసం చర్యలు తీసుకోవాలని, అలాగే కొత్త ఓటర్లు మిస్ కాకుండా చూడాలని తెలిపారు. ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాల గురించి విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. బూతు లెవల్ అధికారులు ఓటర్ లిస్ట్ చదివి వినిపించాలని, తద్వారా డబుల్ ఓటర్లు, డెత్ ఓటర్లను తొలగించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఇల్లిల్లు సందర్శించి ఓటర్ జాబితాను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. ప్రత్యేక ఓటరు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని ఓటరు జాబితాలో తమ పేరు ఉన్నదీ లేనిది, ఏవేని తప్పులు ఉన్నాయా అన్నది చెక్ చేసుకోవాలని, అర్హత గల ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని, ఓటరుగా నమోదైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి తాసిల్దార్ దేశ్యా, ఆర్.ఐ. రఘూరామ్, బూతు లెవల్

## ఆకతాయిలపై మహిళలు నిర్భయంగా పిర్యాధు చేయాలిః డీఎస్పీ



**సూర్యాపేట టౌన్ సెప్టెంబర్ 02 మనం న్యూస్ః** మహిళలను ఇబ్బందికి గురిచేసే ఆకతాయిలపై నిర్భయంగా పోలీసులకు పిర్యాధు చేయాలని డీఎస్పీ నాగభూషణం తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ గిరిజన గురుకుల మహిళా డీగ్రీ క ళాశాలలో విద్యార్థినిలకు షీ టీమ్, మహిళల, విద్యార్థినిల రక్షణ చట్టాలు, సైబర్ మోసాలు వంటివాటిపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా లక్ష్య సాధనకు నిరంతరం కృషి చేయాలని, వారి రక్షణ కొరకు పోలీస్ వ్యవస్థ నిరంతరం పని చేస్తునే ఉన్నాయని, ఆపత్కాల సమయంలో ఏ క్షణంలోనైనా 100కు డయల్ చేయవచ్చునని, ఆపద సమయంలో పోలీసులకు తప్పకుండా సమచారాన్ని ఇవ్వాలని మౌనంగా ఉండకూడదని పేర్కొన్నారు. ప్రస్తుతం సాంకేతికత ఎంతో అభివృద్ధి చెందిందని, అదే స్థాయిలో సైబర్ నేరాలు అధికమయ్యాయని, వీటి విషయంలో ప్రతి క్షణం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఏదైనా సమస్య తలెత్తితే జిల్లా షీటీం నెంః 8712686056 సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఎస్సై బాలు

# భూస్వాముల నుండి కొనుగోలు చేసిన పట్టా చేయని అధికారులు

**సూర్యాపేట సెప్టెంబర్ 02 మనం ప్రతినిధి:** భూస్వాముల నుండి రైతులు కొనుగోలు చేసిన భూమిని పట్టా చేయకుండా రెవెన్యూ అధికారులు మీనావేశాలు లెక్కిస్తున్నారని తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం గౌరవ అధ్యక్షుడు మురుగుండ్ల లక్ష్మయ్య అన్నారు. శనివారం నూతనకల్ మండల కేంద్రంలో ఈ నెల 6 తేదిన స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... ప్రభుత్వం తీసుకోచ్చిన సీలింగ్ యాక్ట్ పూర్వం సూమారు 60 సంవత్సరాల క్రితం జన్నారెడ్డి, సుధీర్‌రెడ్డి అనే భూస్వాముల నుండి వెయ్యి మంది రైతులు, 3వేల ఎకరాల భూములను కొనుగోలు చేశారు. అయితే ప్రభుత్వం ఇప్పటివరకు ఆభూములకు పట్టా పాస్ పుస్తకాలు చేయకపోవడం, దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి నూతనకల్ మండల పరిధిలోని 13 గ్రామాలలో అన్నదాతలు కొనుగోలు చేసిన భూమి పట్టకాక ఇబ్బందులకు గురి అవుతున్నారని, దీంతోపాటు ప్రభుత్వం నుండి రైతులకు అందాల్సిన సంక్షేమ పథకాలు అర్హులు కావడంలేదని, దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కోన్నారు. ఈ భూమలపై రైతులు కోర్టును ఆశ్రయించడంతో రెవెన్యూ అధికారులను దీనిని పరిశీలించి పట్టా చేయాల్సిందిగా న్యాయ స్థానం సూచనలు చేసిన అధికారులు మాత్రం మొద్దు నిద్రను వీడటంలేదని, ఎన్నిసార్లు రైతులు కార్యాలయాల చుట్టు తిరిగి తమ గోడును వెల్లగక్కిన, సంబంధిత అధికారులు పెడచెవిన పెడుతున్నారని, తమ న్యాయమైన భూముల పట్టాల కోసం జిల్లా వామపక్ష పార్టీలను ఆశ్రయించారని, దీంతో వామపక్ష సిపిఐ, సిపిఎం, ఎమ్ఎల్ పార్టీ న్యూడెమోక్రసి ఆధ్వర్యంలో ఈ నెల 6 తేదిన పెద్ద ఎత్తున మండల కేంద్రంలో మహాధర్నా నిర్వహించేందుకు సన్నాహాలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఇక్కడి అన్నదాతలకు న్యాయం జరిగేంతవరకు వామపక్ష పార్టీలు విడుతల వారిగా ఉద్యమం చేస్తామని, అప్పటికి రెవెన్యూ అధికారులు దిగిరాకుంటే, తెలంగాణ సాయుధ పోరాటం భూముల కోసం కోట్లాడిన ఈ నేల నుండే కమ్యూనిస్టు పార్టీలు మరోకసారి పోరటానికి సిద్ధపడతాయని హెచ్చరించారు. త్వరలో చలో హైదారాబాద్ సిసిఎల్ కార్యాలయం ముట్టడికి సంసిద్ధమవుతామని పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో వామపక్ష నాయకులు తొట్ల ప్రభాకర్, బొడ్డు శంకర్, పెద్దింటి రంగారెడ్డి, గంటా నాగయ్య, కందాల శంకర్‌రెడ్డి, కృష్ణరెడ్డి తదితరులు పాల్గోన్నారు.



# ఓటుహక్కు వజ్రాయుధం

## – ఓటుహక్కు, ఓటర్లజాబితా మార్పుచేర్పులపై ప్రచారం

**హుజూర్‌నగర్,సెప్టెంబర్2,మనంన్యూస్:** ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు వజ్రాయుధం లాంటిదని 18సంవత్సరాలు నిండిన యువతియువకులందరూ తప్పనిసరిగా ఓటుహక్కు నమోదు చేసుకోవాలని ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. ఓటర్ల నమోదు, ఓటర్లజాబితాలో మార్పుచేర్పులపై ప్రజలకు అవగాహణ కల్పించే కార్యక్రమంలో భాగంగా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు శనివారం పట్టణంలోని కొత్తబస్టాండ్ నుండి గాంధీపార్క్ సెంటర్ వరకు అధికారులు బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.... 2,3 తేదిలలో ప్రతి పోలింగ్ బూత్ వద్ద బూత్‌స్థాయి అధికారులు పోలింగ్ కేంద్రాల వద్ద ఉండి కొత్తగా ఓటర్‌నమోదు చేసుకోవడం, ఓటర్‌జాబితాలో మార్పులు చేర్పులు చేసేందుకు దరఖాస్తులు స్వీకరిస్తారన్నారు. క్షేత్రాస్థాయిలో సూపర్‌వైజర్లు పర్యటించి బీఎల్‌వోలు స్వీకరించిన దరఖాస్తులను సేకరించి వాటిని ఉన్నతాధికారులకు అందజేస్తారన్నారు. కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, ఆర్డీవో, తహశీల్దార్లు బూత్‌స్థాయిలో పర్యవేక్షన చేస్తారన్నారు. ఇట్టి అవకాశాన్ని కొత్తగా ఓటుహక్కు పొందే వారు, ఓటర్‌జాబితాలో తప్పుడు అడ్రస్ ఉన్నవారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఓటుహక్కు ఉన్న ప్రతిఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని




పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, సీఐ రామలింగారెడ్డి, తహశీల్దార్ నాగార్జున్‌రెడ్డి, ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఎలక్షన్ డీటీలు, పంచాయితీ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది రేషన్‌షాపు డీలర్లు, స్వచ్ఛంధసంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# సమగ్రశిక్ష అభియాన్‌లో పనిచేస్తున్న ఐఈఆర్‌పి లను రెగ్యులర్ చేయాలి

## – ఐఈఆర్‌పీల సంఘం జిల్లా అధ్యక్షులు పెండెం శ్రీనివాస్



**హుజూర్‌నగర్,సెప్టెంబర్2 మనంన్యూస్:** సమగ్రశిక్ష అభియాన్‌లో గత 19సంవత్సరాలుగా భవితకేంద్రాలలో ప్రత్యేక అవసరాలు గల దివ్యాంగ చిన్నారుల విద్యాబోధనకై పనిచేస్తున్న ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్స్(ఐఈఆర్‌పీ)లను ప్రభుత్వ ఉద్యోగులగా గుర్తించాలని పీఆర్‌టీయూ అనుబంధ ఐఈఆర్‌పీల సంఘం జిల్లా అధ్యక్షులు పెండెం శ్రీనివాస్ అన్నారు. శనివారం స్థానికంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... భవితకేంద్రాలలో దివ్యాంగ చిన్నారులకు విద్యాబోధన అందిస్తున్న ఐఈఆర్‌పీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభుత్వం ప్రకటించిన డీఎస్సీలో ప్రత్యేక విద్య ఉపాధ్యాయ పోస్టులలో ఐఈఆర్‌పీలను డైరెకట్‌గా రిక్రూట్ చేయాలన్నారు. ఈ విషయమై ఇప్పటికే సబంధిత శాఖ అధికారులకు, మంత్రికి అన్ని జిల్లాలలో వినతిపత్రాలు ఇచ్చామని మా సర్విస్‌ను గుర్తించి రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# సోమగాని నరేందర్‌గౌడ్ టీడీపీ పార్టీకి రాజీనామా

**హుజూర్‌నగర్,సెప్టెంబర్2,మనంన్యూస్:** తెలుగుదేశం పార్టీలో నల్గొండ పార్లమెంట్ అధికార ప్రతినిధిగా ఉన్న సోమగాని నరేందర్‌గౌడ్ శనివారం టీడీపీ పార్టీకి రాజీనామా చేస్తూ ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబుకు ప్యాక్స్, ట్విటర్ ద్వారా రాజీనామా ప్రతాన్ని అందజేశారు. గత కొంతకాలంగా నల్గొండ పార్లమెంట్ పరిధిలో, హుజూర్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్, పార్లమెంట్ ఇంఛార్జ్ బంటు వెంకటేశ్వర్లు, పార్లమెంట్ అధ్యక్షులు కసిరెడ్డి శేఖర్‌రెడ్డిల అనాలోచిత అర్థం లేని నిర్ణయాలతో అసమర్థులను, అనర్హులను పార్టీ పరంగా ప్రోత్సహించడం, టీడీపీ పార్టీలో 15సంవత్సరాల అనుభవం సమర్ధత కలిగి పార్టీ కోసం పనిచేస్తున్న తనపై 6పోలీసు కేసులు నమోదు అయినాయన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో బిఎస్సీ బీయిడీ, యంఏ పిహెచ్‌డీ లాంటి ఉన్నత చదువులు చదివి పార్టీ కోసం పనిచేస్తున్న తనకు తగిన ప్రాధాన్యం, గుర్తింపు ఇవ్వకపోవడం వలన మనస్తాపంతో టీడీపీ పార్టీకి ప్రాథమిక సభ్యత్వానికి పార్టీలో ఉన్న తన పదవులకు రాజీనామా చేస్తున్నానని దానిని ఆమోదించాలని కోరారు.

# సిఎం కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



**తిరుమలగిరి సెప్టెంబర్ 02 మనం న్యూస్:** ఐకేపి, విఓఎల వేతనం పెంచి జీఓ విడుదల చేసినందుకు శనివారం ముఖ్యమంత్రి కేసిఆర్ చిత్రపటానికి ఆ సంఘం సభ్యులు పాలాభిషేకం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నెమరుగొమ్ముల స్నేహలత, వైస్ ఎంపిపి బొడ్డు సుజాత, మండల సమైఖ్య అధ్యక్షురాలు మంజుల, ఎపిఎం సైదయ్య, సిబ్బంది విజయలక్ష్మి, యాదగిరి, మల్లేష్, సరస్వతి, లాల్, రవీందర్, సులోచన, మాధవి, కవిత తదితరులు పాల్గోన్నారు.

# స్వయంగా సమస్యను పరిష్కరించిన సుధీర్



**నడిగుడెం సెప్టెంబర్ 02మనం న్యూస్:** మండల పరిధిలో ఎక్కడ సమస్య ఉన్న తన వంతు కృషి చేస్తు అధికారుల దృష్టికి తీసుకెళుతు తన వంతు పాత్ర పోషిస్తున్న వ్యక్తి రేవురి సుధీర్ అని స్థానిక ప్రజలు కొనియాడారు. శనివారం మండల కేంద్రంలోని ఎస్‌బిహెచ్‌కు ఎదురుగా ఉన్న ప్రధాన రహదారి మిషన్‌భగీరథ పైప్‌లైన్ లీక్ కావడంతో అదికాస్త బురదగామారి అక్కడ దొమలు, ఈగలతో ప్రజలు అనారోగ్యం పాలుఅవుతున్నారని దీనిని గ్రహించిన సుధీర్ తానే స్వయంగా పలుగు పార పట్టి గుంతలను పూడ్చివేయడంతో పాటు నీరు రాకుండా చర్యలు చేపట్టాడు. తానే స్వయంగా చేస్తున్న పనిని చూసి అక్కడి స్థానికులు సుధీర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# ఈనెల 4న నూతన నటీనటులకు ఆహ్వానం

**హుజూర్‌నగర్,సెప్టెంబర్2,మనంన్యూస్:** వారాహి సినిమాస్ బ్యానర్‌పై అక్టోబర్ 24న ప్రారంభం కానున్న మాఊరి ప్రేమకథ సినిమాలో నటించుటకు నూతన నటీనటులకు స్థానిక ప్రజాభవన్‌లో ఈనెల 4న ఉదయం 10గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు ఆడిషన్స్ నిర్వహిస్తున్నట్లు సిని రచయితలు నూకపంగు వెంకీ, అంజిలు తెలిపారు. శనివారం స్థానికంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ.... నటనపై ఆసక్తి కలిగి ఉండి 10–50సంవత్సరాల వయస్సు గల స్త్రీ, పురుషులు ఈ ఆడిషన్స్‌లో పాల్గొనవచ్చు. స్థానిక రంగస్థల జానపధ కళాకారులు, నటనపై ఆసక్తి ఉన్న వారందరూ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆడిషన్స్ ఎంట్రీ ఫీజ్ రూ. 100లు చెల్లించి తన పేరును నమోదు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు 8885496369, 8143532150 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

# 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకోవాలి



**జాజిరెడ్డిగూడెం,సెప్టెంబర్02(మనం న్యూస్):** 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురం గ్రామంలో ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు.

# ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా అధ్యక్షులుగా పిడమర్తి గాంధీ నియామకం

**- నియామక పత్రం అందజేసిన జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంజన్ గౌడ్**



**కోదాడ,సెప్టెంబర్ 02మనం న్యూస్:** సంఘటితంగా ఉంటేనే సమస్యలను ఎదుర్కొనవచ్చు సమస్యలను పరిష్కరించుకోడానికి అవకాశం ఉంటుందని, అందుకోసమే యూనియన్ల ఏర్పాటు అని జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ అన్నారు.సోమవారం కోదాడ పట్టణం లోని మార్కెట్ కమిటీ గెస్ట్ హౌస్ లో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్, అధ్యక్షతన .. కోదాడ నియోజకవర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షుల నియామక సమావేశాన్ని ఏర్పాటు చేసినారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ పాల్గొని నియోజకవర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా పిడమర్తి గాంధీని నియమించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఏబీఎన్ టీవీ ఛానల్ లో జర్నలిస్టుగా పనిచేస్తున్న గాంధీ గత దశాబ్దన్నర కాలంగా ఎలక్ట్రానిక్ మీడియా లో జర్నలిస్టుగా పనిచేస్తూ ప్రజా సమస్యలను వెలికితీస్తూ జర్నలిస్టు వృత్తిలో నిబద్ధత తో పనిచేస్తున్నారన్నారు.యూనియన్ లో పలు పదవులు నిర్వహించి జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో క్రియాశీలకంగా కృషి చేశారన్నారు.అనంతరం గాంధీ మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. అందరి సహకారంతో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు.జర్నలిస్టులకు వారి కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు.అనంతరం ఎలక్ట్రానిక్ మీడియా నియోజకవర్గ ఉపాధ్యక్షులు చింతలపాటి సురేష్ జన్మదిన వేడుకలను జర్నలిస్టుల మిత్రుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు,టీయూడబ్ల్యూజే హెచ్ 143 కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు వంగవీటి శ్రీనివాసరావు,నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మాతంగి సురేష్,ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మరికంటి లక్ష్మణ్,ఎలక్ట్రానిక్ మీడియా గౌరవ అధ్యక్షులు వి పూర్ణ చంద్రరావు,ఎలక్ట్రాన్ మీడియా ప్రధాన కార్యదర్శి గంధం వెంకటనారాయణ, ఉపాధ్యక్షులు చింతలపాటి సురేష్,నందిపాటి వెంకన్న,కుడుముల సైదులు,మాతంగి సైదులు,గోపాల్,శ్రీకాంత్,తంగెళ్లపల్లి లక్ష్మణ్,షేక్ నజీర్,శ్రీహరి, సత్యరాజు రమేష్,మల్లయ్య ,రామారావు, వేణుగోపాల్,గోపి,నరేష్, బుచ్చిరాములు,బసవయ్య,మహమూద్,దామోదర్, జి లక్ష్మీనారాయణ,హరీష్,అశోక్ రెడ్డి,శ్రీను, నాగరాజు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్టలో యాదాద్రి యాదవ సత్రం నిర్మాణం పనులు ప్రారంభం

**- అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు చుక్కల సత్యం యాదవ్**



**యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 2 (మనం న్యూస్) :** అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బద్దుల బాబురావు యాదవ్,జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మణ్ యాదవ్ యాదగిరిగుట్టలో యాదాద్రి యాదవ సత్రం నిర్మాణం కోసం 2 ఏకరాల స్థలాన్ని కొనుగోలు చేశారని దాంట్లో రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు త్వరలోనే నిర్మాణ పనులు జరుగుతాయని అఖిలభారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు చుక్కల సత్యం యాదవ్ తెలిపారు.శనివారం గుట్టలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ యాదవుల అభివృద్ధి కోసం దేశంలో వందల సంవత్సరాల నుండి పనిచేస్తున్న పెద్ద సంస్థ అఖిల భారత యాదవ మహాసభ అన్నారు.యాదాద్రి జిల్లాలో అన్ని మండల కమిటీలు నూతనంగా ని ర్మిం చేం దు కు సమావేశాలు నిర్వహిస్తున్నామని అందులో భాగంగా ఈనెల 6న గుట్ట లో నిర్వహించే యాదవ మహాసభ మండల కమిటీ సమావేశానికి గ్రామాల నుండి యాదవ సోదరులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో అఖిలభారత యాదవ మహాసభ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుండెబోయినఅయోధ్య యాదవ్,విద్యావంతుల వేదిక నాయకులు కొత్తపల్లి ఆనంద్ యాదవ్ ,పెరబోయిన నర్సింహులు, యాదవ సంఘం నాయకులు ముక్యర్ల సతీష్ యాదవ్ ,బండ అనిల్ యాదవ్ ,ముక్కార్ల రాజశేఖర్ యాదవ్, బండ ప్రేమ్ యాదవ్ ,వల్లాల నరసింహ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**అడవిదేవులపల్లి, సెప్టెంబర్ 2 (మనం న్యూస్ ):**మండల కేద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణం నందు జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు కోట్రా గోవర్ధన్ ఆధ్వర్యంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి, బాణా సంచా కాల్చి వేడుకల సంబురాలు అంగరంగ వైబవ%శీ%ముగా నిర్వహించుకొన్నారు.ఈ సందర్భంగా కోట్రా గోవర్ధన్ మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో జనసేన పార్టీ పోటీ చేస్తుందని తెలంగాణలో అభ్యర్థులను పవన్ కళ్యాణ్ ప్రకటించడం చాలా సంతోషకరమని అన్నారు.అభ్యర్థులను నిలిపిన చోట వారి విజయానికి కృషి చేయాలని కోరుతూ,జనసేన పార్టీని గ్రామ గ్రామాన గడపగడపకు తీసుకెళ్లి పవన్ కళ్యాణ్ ఆలోచనా విధానాలు పార్టీ సిద్ధాంతాలు ప్రజలకు వివరించాలని కోరినారు.జనసేన పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కనకయ్య,జానీ భాష, భార్గవ్, మసూద్, భాష,తరుణ్జ,నసైనికులు మరియు పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు

## ఘనంగా మారమ్మ పోచమ్మ తల్లుల విగ్రహాల పునఃప్రతిష్టాపన



**భువనగిరి, సెప్టెంబర్ 2 (మనం న్యూస్):** భువనగిరి పట్టణంలోని ఇందిరానగర్ లో శనివారం శ్రీ మారమ్మ, పోచమ్మ తల్లిల విగ్రహాల పునః ప్రతిష్ట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూజా కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా మాజీ కౌన్సిలర్, గ్రంథాలయ డైరెక్టర్, పోలిశెట్టి ఫౌండేషన్ చైర్మన్ పోలిశెట్టి అనిల్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందిరా నగర్ కాలనీ పెద్దలు, వార్డ్ ప్రజలు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయన అమ్మవారి ఆశీస్సులను తీసుకొని భువనగిరి పట్టణ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ అమ్మ వారి దేవాలయంకు పోలిశెట్టి ఫౌండేషన్ ద్వారా రూ.10,116 విరాళంగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమలో పత్తి రమేశ్. వస్తువ్పుల అభినేయ, శ్రీను, శ్రావణ, పృథివీ, రాజు, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## తాహాసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నక్క వెంకన్న యాదవ్



**మునుగోడు సెప్టెంబర్ 02(మనం న్యూస్) :** మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి గారు మాట్లాడుతూ బీ ఆర్ఎస్ పార్టీ ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని శనివారం రోజున తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మునుగోడు ఇంచార్జ్ మెరుగు రమేష్ రెడ్డి, నల్గొండ జిల్లా అధ్యక్షులు రమేష్ యాదవ్, మందుల సైదులు, పాలకూరి మహేష్, బొమ్మగొని అనిల్, గోస్కొండ స్వామి, దుబ్బ దిలీప్, గోసుకొండ నరేష్, నాగరాజు, జిట్టగొని గాంధీ, తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

**మునుగోడు సెప్టెంబర్ 02(మనం న్యూస్) :** మండల కేంద్రంలోని స్థానిక



అంబేద్కర్ చౌరస్తాలో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వ%శీ% గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ గ్రామ సహాయకుల (%ఐూ%) గౌరవ వేతనం పెంచారు గ్రామ రెవెన్యూ సహాయకులు, గ్రామ సంస్థ సహాయకులకు 30 శాతం పెంపుతో గౌరవ వేతన%శీ% పెరిగిన సందర్భంగా వివో ఏలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మునుగోడు ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు బండ పురుషోత్తం రెడ్డి, జూనియర్ పాల్వాయి గోవర్ధన్ రెడ్డి, ఎంపీటీసీ ఇదా నిర్మల శరత్ బాబు, శివరాత్రి వెంకన్న, రెడ్డిమళ్ళ రామ్ శంకర్,%ఐూ% అధికారులు, పోలోజి అహల్య,మేకల సునీత, సౌందర్య, తిరందసు తులసి, ఆవరీ రుక్మిణి, ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ సరిహద్దు పోలీస్ చెక్పోస్ట్ ఏర్పాటు



**నాగార్జునసాగర్ సెప్టెంబర్ 2 మనం న్యూస్ :** పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాలతో నాగార్జున సాగర్ విజయపురి టౌన్ సిఐ బిసన్న ఆధ్వర్యంలో విజయపురి టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సంపత్ మరియు సిబ్బంది తో అంతర్ రాష్ట్ర సరిహద్దు చెక్పోస్ట్ విజయపురి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేయడం జరిగింది.

# సబ్బండ వర్గాల అభివృద్ధి బీఆర్ఎస్ లక్ష్యం

**- టెస్కా వైస్ చైర్మన్ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి**





**యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 2 (మనం న్యూస్):** రాష్ట్రంలో కుల మతాలకతీతంగా సబ్బండ వర్గాల అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ పనిచేస్తుందని టేస్కాబ్ వైస్ చైర్మన్ డిసిసిబి చైర్మన్ గోంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. యాదగిరిగుట్టలోని గొంగిడి నిలయంలో రాజపేట మండలం పాముకుంట గ్రామానికి చెందిన ముదిరాజ్ కుటుంబ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు 200 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలోనే ఏ రాష్ట్రంలో అమలు కానటువంటి సంక్షేమ పథకాలు తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని అన్నారు. వ్యవసాయానికి పారిశ్రామిక రంగానికి సరైన ప్రాధాన్యత ఇవ్వడంతో రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ గా నిలిచిందని అన్నారు. రైతు బంధు రైతు రుణమాఫీ రైతు బీమా తో పాటు వ్యవసాయ రంగానికి కావలసినటువంటి విద్యుత్తును 24 గంటల విద్యుత్ ను అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని అన్నారు. ఆలేరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన ఇతర పార్టీ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని నియోజకవర్గంలో ప్రతిపక్ష పార్టీ అంటూ ఏదీ లేకుండా అంతా బీఆర్ఎస్ మయం అయిందని అన్నారు. దళిత బంధుతో దళితుల అభ్యున్నతికి తోడ్పడుతున్నామని అలాగే ముఖ్యమంత్రి కేసీఆర్ దూర దృష్టితో బీసీ బందును అమలు చేస్తున్నామని రజకులు, నాయి బ్రాహ్మణులు, కుమ్మరి ,వడ్రంగి, కమ్మరి కులస్తులకు లక్ష రూపాయల బిసి బందును అందజేయడం జరుగుతుందని అన్నారు.బీఆర్ఎస్ పార్టీలో పాత కొత్త కలుపుకొని ముచ్చటగా మూడవసారి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి ఆలేరు నియోజకవర్గంలో 50 వేల పైచిలుకు ఓట్ల మెజారిటీతో గెలిపించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. నియోజకవర్గంలో ముదిరాజులకు అత్యధిక ప్రాధాన్యం కల్పిస్తున్నామని అన్నారు. వారి నియోజకవర్గంలో వారి సమస్యలపై వెంటనే స్పందిస్తామని వారికి చేదోడువాదోడుగా ఉంటామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి టిఆర్ఎస్ పార్టీలో చేరిన వారు మాజీ ఉపసర్పంచ్ గొడుగు బాలయ్య హమాలీ సంఘం అధ్యక్షులు మైసయ్య గొడుగు పెద్ద బాలయ్య గొడుగు నాగయ్య గొడుగు బాలయ్య గొడుగు మల్లేష్ గొడుగు మైసయ్య బాలరాజు కిషన్ రాజు తదితరులు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎన్ రాజిరెడ్డి రాష్ట్ర రజక సంఘం ఉపాధ్యక్షుడు తిరుమలేష్ పిఎసిఎస్ ఉపాధ్యక్షులు ఉపేందర్ ఎంపీటీసీ వడ్ల నరేష్ రెడ్డి ,ఎక్స్ ఎంపీసీ ఎంపీటీసీ వీరస్వామి గౌడ్ ,టిఆర్ఎస్ నాయకులు మోత్కుపల్లి ప్రవీణ్ ,పల్లె సంపత్ గౌడ్, జస్వంత్ కరీం పాషా తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో డిప్యూటీ తహసీల్దార్ కి వినతి పత్రం



**మర్రిగూడ,సెప్టెంబర్ 01,మనం న్యూస్ :** మునుగోడు ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన హామీలని అమలు చెయ్యాలని తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి ఆదేశం మేరకు శనివారం రోజు మర్రిగూడ డిప్యూటీ తహసీల్దార్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా మర్రిగూడ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బేత వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ మర్రిగూడ మండలానికి మంత్రి హరీష్ రావు ఇచ్చిన హామీలు వంద పడకల హాస్పిటల్, శివన్నగూడెం రిజర్వాయర్ పూర్తి చేసి రైతులకు సాగునీరు, తాగునీరు అందిస్తామని డబుల్ బెడ్రూమ్ ఇల్లు,రేషన్ కార్డులు పింఛన్లు, దళిత బంధు హామీ ఇచ్చారు.కానీ ఇప్పటి వరకు ఎలాంటి పనులు చేయడం లేదన్నారు . వంద పడక హాస్పిటల్ స్థానిక ఎమ్మెల్యే చౌటుప్పల్ తీసుకెళ్లారు. మర్రిగూడెం నాంపల్లి మండలాల్లో వెనుకబడిన ప్రాంతంలో వైద్యం అందక ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని ఇప్పటికైనా బీఆర్ఎస్ నాయకులు చిత్తశుద్ధితో పనిచేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగార్జున, సాయి, శంకర్, సాయి, శ్రీను, యాదయ్య, నరసింహ, ఉపాధ్యక్షుడు ధర్మ, శివ,తదితరులు పాల్గొన్నారు.

## ధరలను అదుపు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం :సీపీఎం



**వలిగొండ, సెప్టెంబర్ 2 (మనం న్యూస్):** ధరలను అదుపు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి లు విమర్శించారు. పెరుగుతున్న ధరలకు నిరసనగా సిపిఎం ఇచ్చిన గ్రామీణ నిరసనల పిలుపులో భాగంగా మండల పరిధిలోని గోకారం, మొగిలిపాక, వెలువర్తి, కేర్చిపల్లి, సుంకిశాల గ్రామాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి, రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వాలు అధికారంలోకి రాకముందు ధరలను అదుపు చేస్తామని, నిరుద్యోగాన్ని తొలగిస్తామని అనేక హామీలు ఇచ్చి నేడు వాటిని విస్మరించారని అన్నారు. ధరలను భారీగా పెంచిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్, సిపిఎం మండల కమిటీ సభ్యులు మొగిలిపాక గోపాల్, కందడి సత్తిరెడ్డి, కొండే కిష్టయ్య, కవిడే సురేష్, సిపిఎం శాఖ కార్యదర్శులు గూడూరు వెంకట్ నర్సింహ రెడ్డి, దయ్యాల సత్యరాములు, గుండెపురి నరసింహ, కందగట్ల సాయిరెడ్డి, మొగిలిపాక జంగయ్య, కుచిమల్ల కిష్టయ్య, లోడే మల్లేశం, కల్కురి రాంచంద్రు, మంగ పాండు, గాడిపల్లి రమేష్ పాల్గొన్నారు.

## బీజేపీ మాజీ అధ్యక్షుడు ఓరుగంటి రాములు అకాల మృతికి నివాళులర్పించిన శేపూరి రవీందర్.



**చిట్యాల, సెప్టెంబర్ 2(మనం న్యూస్ ):** శనివారం 02-09-2023 న నల్లగొండ జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షుడు ఓరుగంటి రాములు అకాల మృతికి సంతాపం వ్యక్తం చేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేపురి రవీందర్, చిట్యాల పట్టణ కేంద్రంలో వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి గంజి గోవర్ధన్, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాస శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లపు బుద్ధుడు,పల్లె వెంకన్న గౌడ్, నియోజకవర్గ లీగల్ సెల్ కన్వనర్ గుండాల నరేష్ గౌడ్, మండల కిసాన్ మూర్చ నాయకులు రేముడాల లింగస్వామి, సీనియర్ నాయకులు వినోద్ పటేల్, గంజి తులసి దాస్ లు పాల్గొన్నారు.

# దామరచర్ల మండలంలో ఎండి పోతున్న పంటలను పరిశీలించిన జూలకంటి రంగన్న



**దామరచర్ల సెప్టెంబర్ 2 (మనం న్యూస్ ):** దామరచర్ల మండలంలో దిల్వార్పూర్ గ్రామపంచాయతీ పరిధిలో బోర్లు బావు లపై ఆధారపడి సాగు చేసిన వరి పంట పొలాల్లో గతంలో ఎన్నడూ లేని విధంగా భూగర్భ జలాలు అడుగంటి పోయి బోర్లు బావులు ఎండిపోయి నీరు లేక ఎండిపోతున్న పంట పొలాలను జూలకంటి రంగన్న పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలస్యమైన సాగర్ నీరు వస్తుందని వర్షాలు వస్తాయని బోర్లు బావుల కింద నాటిన వరి పొలాలు ఎండిపోతున్నాయని రైతులు అప్పులు తెచ్చుకొని ఎన్ని బోర్లు వేసినా భూగర్భ జలాలు లేక బోర్లు పడక రైతులు అప్పుల పాలవుతున్నారు. కళ్ళముందు ఎండిపోతున్న పంట పొలాలను చూసి తీవ్రమైన ఆందోళన చెందుతున్నారు. గతంలో సాగర్ డ్యాంలో 505 ఫీట్లు నీరు ఉన్నప్పుడు ఎడమ కాలువ పంటలను కాపాడడానికి మరియు చెరువులు కుంటలు నింపడానికి నీటిని విడుదల చేశారని ప్రస్తుతం నాగార్జునసాగర్ ప్రాజెక్టు లో 523 అడుగుల నీరు నిలువ ఉంది. గత 15 రోజుల నుండి రైతులు ఆందోళన చేస్తున్న నీటి విడుదల చేయంకపోవడం విచారకరం వెంటనే సాగర ఎడమ కాలువకు నీటి విడుదల చేసి చెరువులు కుంటలు నింపినట్లైతే భూగర్భ జలాలు పెరగడంతో పాటు తాగునీటి సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నీటి విడుదలకు షెడ్యూల్లో ప్రకటించాలని లేనిపక్షంలో రైతులతో కలిసి ప్రత్యక్ష ఉద్యమాలు చేస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బింగ్ మల్లేష్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మాలోతు వినోద్ పార్టీ సీనియర్ నాయకులు మంగా రెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీహరి రైతులు సైదులు, శేఖర్ రెడ్డి, బిక్షం, మట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు



**మర్రిగూడ, సెప్టెంబర్ 01, మనం న్యూస్:** దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతి వేడుకలను మర్రిగూడ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ముద్దం నరసింహ గౌడ్,యూత్ అధ్యక్షులు బేత వెంకటేశ్ యాదవ్ మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలను మరువలేనివని కొనియాడారు.ఈ కార్యక్రమంలోయాదయ్య, కృష్ణయ్య, సుధాకర్ రావు, నరసింహ, దేవేందర్, సాయి, నాగార్జున, ధర్మ, శివ, రాజు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# మాసాయిపేటలో ఘనంగా కాటమయ్య బోనాలు





**యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 2 (మనం న్యూస్) :** యాదగిరిగుట్ట మండలం మాసాయిపేటలో శనివారం కాటమయ్య బోనాలు ఘనంగా జరిగాయి. సాయంత్రం డప్పు చప్పుళ్ల నడుమ గౌడ కులానికి చెందిన మహిళలంతా కలిసి బోనాలతో ఊరేగింపుగా వెళ్లి కంఠ మహేశ్వరస్వామికి బోనాలు సమర్పించారు. ఆలయంలో మహిళలు స్వామివారికి అభిషేకాలు, హారతీ, అర్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం గ్రామంలోని ప్రధాన వీధుల గుండా మహిళలు బోనాలను ఊరేగించి, ఆలయంలో నైవేద్యాన్ని సమర్పించారు. తర్వాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో.. గౌడన్నల ఆరాధ్య దైవమైన కాటమయ్యకు బోనాలు సమర్పించడం గౌడ కులస్తులకు ఆనవాయితీగా వస్తోందని, అందులో భాగంగా బోనాలతో ఊరేగింపుగా వెళ్లి కాటమయ్యకు నైవేద్యం సమర్పించామని మాసాయిపేట గౌడ సంఘం అధ్యక్షుడు గొట్టిపర్తి బాలరాజు గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ కుల పెద్దలు గొట్టిపర్తి మల్లేశం గౌడ్, కోల లింగం గౌడ్, గొట్టిపర్తి శ్రీనివాస్ గౌడ్, గుణగంటి బాబురావు గౌడ్, కోల కృష్ణ, పాండవుల సత్యప్రకాశ్ గౌడ్, గొట్టిపర్తి బాలరాజు, గొట్టిపర్తి రఘు గౌడ్, ఆరె రామకృష్ణ గౌడ్, సైదులు తదితరులు ఉన్నారు.

## ఆర్థిక సాయం అందజేత



**మునుగోడు సెప్టెంబర్ 02(మనం న్యూస్) :** మండల పరిధిలోని జమమస్తాన్ పల్లి గ్రామానికి చెందిన జింకల రాములు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు విషయం తెలుసుకున్న మునుగోడు అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆర్థిక సహాయం 10000 రూపాయలు ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్ అందజేశాడు. ఈ కార్యక్రమములో సర్పంచ్ పంతంగి పద్మ స్వామి, గ్రామ శాఖ అధ్యక్షులు ముంత మరేష్, ముంత కృష్ణయ్య ,తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మార్వోని సన్మానించిన ఆత్మకూర్ జర్నలిస్టు అసోసియేషన్ సభ్యులు**

**ఆత్మకూర్(ఎం), సెప్టెంబర్ 2 (మనం న్యూస్):** ఆత్మకూర్ మండలానికి బదిలీపై వచ్చిన తహశీల్దార్ ఆడెపు అండాలుని ఆత్మకూర్ జర్నలిస్ట్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు దండు ప్రసన్న, మేడి స్వామి, యాట ప్రవీణ్, మేడి శ్రీనివాస్ లు శనివారం మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఏమార్వో ఆడెపు అండాలు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో వుండి ప్రజల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. జర్నలిస్ట్ లు తనను కలిసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## కురుమ గర్జనకు రండి సిద్ధిరామయ్యకు ప్రత్యేక ఆహ్వానం



**యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 2 (మనం న్యూస్) :** అక్టోబర్ 9వ తేదీన భువనగిరి పార్లమెంట్ పరిధిలో జరిగే తెలంగాణ కురుమ గర్జనకు కర్ణాటక రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధిరామయ్య కురుమ ను ముఖ్య అతిథులుగా ఆహ్వానించిన తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం నాయకులు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం ,వర్కింగ్ ప్రెసిడెంట్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్ ,టిపిసిసి ప్రధాన కార్యదర్శి,ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బీర్ల ఐలయ్య కేవైసీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు, రాష్ట్ర కురుమ సంఘం నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## పాడి రైతులు నాణ్యమైన పాలు సేకరించాలి

**-విజయ డైరీ పాల కేంద్రాలకు పంపాలి**

**-నల్గొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి**



**నల్గొండ- సెప్టెంబర్ 2 (మనం ప్రతినిధి) :** నల్గొండ నియోజక వర్గం లో రైతులు నాణ్యమైన పాలను సేకరించాలని, వాటిని విజయ డైరీ కేంద్రాలకు పంపాలని విజయ డెయిరీ అభివృద్ధికి సహకరించాలని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. శనివారం విజయ డైరీ మరియు ఎస్ బి ఐ బ్యాంక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రైతులకు ముద్ర లోన్ పై జరిగిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి రైతు ముద్ర లోన్లను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పాలే కాక కోళ్ల పెంపకం కూరగాయలు పండించడం వల్ల రైతులు రాబడి పెంపొంది అభివృద్ధి చెందుతారని అన్నారు. ప్రతి గ్రామం నుండి 50 యూనిట్ల చోప్పున ప్రతి గ్రామంలో 100 పాడి పశువుల చొప్పున 5000 యూనిట్లు, 10,000 పాడి పశువులు ఇప్పించాలని లక్ష్యం నిర్దేశించారు..విజయ డెయిరీ రాష్ట్ర చైర్మన్ సోమ భరత్ కుమార్ గారు మాట్లాడుతూ పాడి రైతులు పశు వుల కొనుగోలు కోసం ముద్ర లోన్లు ఇప్పించడం జరుగుతుందని, పాడి పరిశ్రమ ను పెంపొందించుకొని అభివృద్ధి చెందాలని అన్నారు. నల్లగొండ జిల్లాను పాడి పరిశ్రమలో అగ్రగామిగా నిలబెట్టడం కోసం ముద్ర లోన్లు ప్రత్యేకంగా మొదలుపెట్టామని అన్నారు. 1962 అంబులెన్స్ సేవలు కూడా వినియోగించుకోవాలని చెప్పారు..ప్రతీ ఇంట్లో పాడిని పెంచుకోవాలని, ప్రతి గ్రామం లో విజయ డెయిరీ సొసైటీ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విజయ డెయిరీ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ శ్రవణ్ కుమార్, డెయిరీ జనరల్ మేనేజర్ మల్లయ్య గారు,మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, ఎస్బిఐ చీఫ్ మేనేజర్ సుధాకర్ రెడ్డి,మండల పార్టీ ప్రెసిడెంట్స్, స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ మండలాల పశు వైద్యాధికారులు, గోపాల మిత్రులు మరియు అన్ని మండలాల పాడి రైతులు డైరీ సిబ్బంది పాల్గొన్నారు

## డ్రైనేజీ పనులు త్వరగా పూర్తయ్యేలా చూస్తా : కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి



**చిట్యాల, సెప్టెంబర్ 2 (మనం న్యూస్ ):** చిట్యాల మున్సిపాలిటీలోని 9 వార్డులోని ఓపెన్ మురికి కాలువ మీద సిమెంటు బిల్లలు వేయాలని మున్సిపల్ చైర్మన్ ను కోరగా అందుకు వారు అంగీకరించి డ్రైనేజీని పరిశీలించడానికి 9 వ వార్డులో పర్యవేక్షించి త్వరలోనే డ్రైనేజ్ మీద సిమెంట్ పలకలు వేయిస్తానని హామీ ఇచ్చి, పనులను త్వరగా పూర్తయ్యాలా చూస్తానని తెలిపారు. అందుకు కౌన్సిలర్ బెల్లి సతయ్య కాలనీవాసుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, కౌన్సిలర్ జిట్ట పద్మ బొందయ్య, ఆగు అశోక్అ, మరోజు మదన్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన పాఠశాలను తనిఖీ చేసిన మండల బృందం



**నాగార్జునసాగర్ సెప్టెంబర్ 2 మనం న్యూస్):** నాగార్జునసాగర్ హిల్ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రధానమంత్రి మోడీ నిధులతో నూతన భవనం ఏర్పాటు చేయడం జరుగుతున్నది ఆ భవనము పనులు ఎంతవరకు పూర్తయినాయో పరిశీలించేందుకు నేడు అనగా రెండవ తేదీన పెద్దవూర మండల బృందం విచ్చేసినట్లు పాఠశాల ప్రధానాచార్యులు ఆంజనేయులు తెలిపారు పాఠశాల తనిఖీ చేసిన బృందంలో బృందం నాయకులు జిల్లా పరిషత్ హై స్కూల్ పెద్దవూర ప్రధాన చార్యులు శ్రీనివాస్ జార్జి ప్రకాష్ ఉన్నట్లు తెలిపారు.

## అంగన్వాడి కేంద్రం ఆధ్వర్యంలో గర్భిణీలకు భోజన వసతి



**చింతపల్లి సెప్టెంబర్ 2(మనం న్యూస్):** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం గొడకొండ్ల -1వ అంగన్వాడి కేంద్రం ఆధ్వర్యంలో వెంకటేశ్వరనగర్(ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం గర్భిణీలకు ఐసిడిఎస్ నిర్వహణలో భోజన వసతి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల క్లస్టర్ వైద్యాధికారి వంశీకృష్ణ మాట్లాడుతూ సమాజంలోని ప్రతి ఒక్కరు ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలను తీసుకోవాలన్నారు. గర్భిణీలకు సక్రమంగా పౌష్టిక ఆహారం తీసుకోవడం వల్ల పరిపుష్టిగా ఉంటారన్నారు. తమ పరిసరాలను ప్రతి ఒక్కరూ పరిశుభ్రంగా ఉంచుకొని వ్యాధులనుంచి సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు లీలావతి, బాదేపల్లి స్వప్న, యాదమ్మ, బక్కమ్మ, వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల స్తూపానికి దేశ ప్రజలందరూ భాగస్వాములు కావాలి

## – బిజెపి జిల్లా అధ్యక్షులు పీవీ శ్యాంసుందర్రావు



**భువనగిరి, సెప్టెంబర్ 2 (మనం న్యూస్):** మేరీ మాటి– మేరా దేశ్' కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణ అధ్యక్షులు పాదరాజు ఉమాశంకర్ రావు అధ్యక్షతన శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అలాగే ఆలయ ప్రాంగణంలో పండ్ల మొక్కలు నాటి ఇంటింటికి వెళ్లి మట్టి సేకరించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా రథసారథి పి వి శ్యామసుందర్ రావు మాట్లాడుతూ అమరులైన ఆర్మీ జవాన్లకు, స్వతంత్ర సమర యోధులను గుర్తు చేస్తూ నిర్మించే అమరవీరుల స్థూపానికి దేశ ప్రజలందరూ భాగస్వాములు కావాలని మంచి ఉద్దేశంతో ప్రతి ఇంటి నుంచి మట్టిని సేకరించి శిలాఫలం నిర్మించడం మంచి కార్యక్రమం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతంశెట్టి రవీందర్ , దాసరి మల్లేశం, అసెంబ్లీ ఇన్చార్జ్ చిక్క కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి నర్ల నర్సింగ్ రావు, మొగులయ్య , రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఉపాధ్యక్షులు చందా మహేందర్ గుప్తా, ఫ్లోర్ లీడర్ మాయ దశరథ , సీఎన్ రెడ్డి, కొండ%శీ% ఉపేందర్, కౌన్సిలర్ రత్నపురం బలరాం, జనగాం కవిత నరసింహ చారి , నల్లమస సుమ వెంకటేష్ , ఉదయగిరి విజయ్, మహిళా మోర్చా జిల్లా ప్రెసిడెంట్ సుర్వి లావణ్య, పుల్ల శివ, పట్నం కపిల్, రత్నపురం శ్రీశైలం, పట్టణ ప్రధాన కార్యదర్శి ఉడుత భాస్కర్, వైజయంతి, మల్లిక, ఏదిగాని సంతోష్, మహమూద్, మేడి కోటేష్, రమేష్ , రాజు చారి, కోటి, కిట్టు సంతోష్, 13వ వార్డు బిజెపి నాయకులు గౌరీ శంకర్, బోయిని నర్సింహా, పడమటి మాణిక్యం రెడ్డి, క్రతి కుమార్, బింగి సతీష్, శివ, జనగాం భారత్ చారి, పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పైళ్ల



**భువనగిరి, సెప్టెంబర్ 2 (మనం న్యూస్):** భువనగిరి పట్టణం 11వ వార్డ్ బొమ్మాయిపల్లి లో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లు అండర్ డ్రైనేజి వ్యవస్థను శనివారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం వార్డ్ లో నిర్మించిన మహిళా భవనాన్ని ప్రారంభించారు. మరియు యాదవ సంఘ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించి వార్డులో ఎస్సీ కాలనీ వైకుంఠధామం లో నూతనంగా నిర్మించిన స్నానపుగదులను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత మున్సిపల్ ఎన్నికల్లో ఈ వార్డుకు ఇచ్చిన హామీలని నెరవేర్చము అని, 11వార్డ్ బొమ్మాయి పల్లి లో ఎక్కువమంది వ్యవసాయం మీద ఆధారపడిన రైతాంగం ఉన్నారని ముఖ్యమంత్రి రైతుల పక్షపాతి అని గతంలో ఇక్కడ రైతులు సాగునీటి కోసం చాలా ఇబ్బందులు పడేవారని, మన తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన ప్రాజెక్టు ల ద్వారా మరియు మిషన్ కాకతీయ పథకాల ద్వారా ఆ సమస్య తీరిందన్నారు. త్వరలో బస్వాపూర్ రిజర్వాయర్ నుండి కూడా నీటిని విడుదల చేసుకొంటామన్నారు. మరోమారు టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గెలిపించుకోవాలని అన్నారు. అనంతరం భువనగిరి పట్టణం 23వ వార్డు ఇందిరానగర్ కాలనీ లో నూతనంగా నిర్మించిన మరెమ్మ తల్లి మరియు మైసమ్మ తల్లుల విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొని అమ్మవార్లకు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. అనంతరం భువనగిరి మండలం బొల్లెపల్లి గ్రామ రైతు కోఆర్డినేటర్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి అనారోగ్యంతో బాధపడుతుండగా వారి నివాసం కి వెళ్లి ఎమ్మెల్యే వారిని పరామర్శించారు. నియోజకవర్గంలో పలు వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఎమ్మెల్యే ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా, పట్టణ, మండల మరియు గ్రామస్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువజన విభాగ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఫారెస్ట్ అధికారి పై దాడి కేసులో ముగ్గురి రిమాండ్..!

## – దాడి చేసిన ఇటుక బట్టీ వ్యాపారిపై రౌడీషీట్ ఓపెన్..!
## – వివరాలు వెల్లడించిన డీఎస్పీ వెంకటగిరి..!

**మిర్యాలగూడ సెప్టెంబర్ 02 (మనం న్యూస్) :** మిర్యాలగూడ మండలం కాల్వపల్లి ఫారెస్ట్ బ్లాక్ నుంచి ట్రాక్టర్ లో అక్రమంగా మట్టి తరలిస్తున్న విషయాన్ని విధుల్లో ఉన్న మిర్యాలగూడ ఫారెస్ట్ బీట్ అధికారి చింతల ప్రవీణ్ రెడ్డి గుర్తించి పట్టుకోగా అతనిపై కర్రతో దాడికి పాల్పడిన ఇటుక బట్టీ వ్యాపారితో పాటు మరో ఇద్దరిని రిమాండ్ కు తరలించినట్లు మిర్యాలగూడ డీఎస్పీ వెంకటగిరి చెప్పారు. శనివారం రూరల్ పీఎస్ లో ఏర్పాటు చేసిన వీండియా సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. మిర్యాలగూడ పట్టణంలోని శాంతినగర్ కు చెందిన ఇటుక బట్టీ వ్యాపారి గుంజ సుబ్బారావు అతని డ్రైవర్ భూక్యా వీరభద్రు, బంధువు మన్నెం అమర నాథ్ తో కలిసి కాల్వపల్లి ఫారెస్ట్ బ్లాక్ లోకి అక్రమంగా ప్రవేశించారు. ఇక్కడి నుంచి ఫారెస్ట్ మట్టిని సుబ్బారావు తనకు ఆలగడప శివారు లో ఉన్న ఇటుక బట్టీ లకు ఎటువంటి పర్మిషన్ లేకుండా దొంగ తనంగా తరలిస్తుండ్రు. ఈ నేపథ్యంలో విధుల నిమిత్తం అక్కడకు చేరుకున్న బీట్ అధికారి ప్రవీణ్ రెడ్డి ట్రాక్టర్ ను పట్టుకున్నారు. దీంతో అక్కడ తన డ్రైవర్ తో పాటు బంధువుతో కలిసి సుబ్బారావు కర్రతో బీట్ అధికారిపై దాడి చేసి గాయపర్చాడు. బాధిత బీట్ అధికారి ఫిర్యాదు మేరకు వీరిపై 332, 324, 504, 506, 189, 186, ఫారెస్ట్ యాక్ట్ సెక్షన్ 20 ప్రకారం కేసు చేసి రిమాండ్ చేసినట్లు చెప్పారు. అదే విధంగా సుబ్బారావు పై రౌడీషీట్ ఓపెన్ చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ అధికారుల పై, ఇతర ప్రజాప్రతినిధులపై దాడులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ చెప్పారు. ఈ సమావేశంలో ఎస్ఐ నర్సింహులు ఉన్నారు.




# పేదింటి ఆడపడుచులకు బి ఎల్ ఆర్ కళ్యాణ లక్ష్మి కానుక అందజేత



**వేములపల్లి సెప్టెంబర్ 2( మనం న్యూస్):** లేదంటే ఆడపడుచులకు అండగా బిఎల్ఆర్ కళ్యాణ లక్ష్మి కానుక అందజేయడం అభినందనీయమని ఎంపీపీ పొట్టల సునీత అన్నారు. శనివారం మండల కేంద్రంలోని వల్లంపట్ల బుచ్చయ్య భవానీల కుమార్తె మంజు బి ఎల్ ఆర్ పంపిణీ చేసిన కళ్యాణ లక్ష్మి కానుకను అందజేసి ఆమె మాట్లాడారు.కార్యక్రమంలో మిర్యాల మండల ఓబిసి వైస్ ప్రెసిడెంట్ నాగవెల్లి కృష్ణ, వేములపల్లి మండల యూత్ అధ్యక్షుడు దైదగిరి, మండల మైనార్టీసెల్ అధ్యక్షుడు ఎస్.కె హాజీ, గ్రామ శాఖ అధ్యక్షుడు పుట్టల పెద వెంకన్న,నాయకులు ఎస్.కె మహమూద్,యాదగిరి పాల్గొన్నారు.

# మహా నేత వైఎస్సార్ కు ఘన నివాళి



**ఆత్మకూరు(ఎం), సెప్టెంబర్ 2 (మనం న్యూస్):** వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా శనివారం ఆత్మకూరు ఎం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్ర పటానికి మండల ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డిలు పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కందడి అనంత రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు జన్నాయికోడె నగేష్, నాయకులు కట్టేకోల హన్మంతు గౌడ్, బాషబోయిన పాపయ్య, నోముల వెంకట్ రెడ్డి, పోతగాని మల్లేశం, పినింటి మోహన్ రెడ్డి, పరకాల అంజయ్య, ఎద్దు వెంకటేశ్వర్లు, పాశం అనంత రెడ్డి, కానుకుంట్ల యాదగిరి, పరకాల భాస్కర్, మొల్గూరి రాజు, తొండల అనిల్, గుండెగాని కిరణ్, దిగోజు భరత్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి



**చింతపల్లి సెప్టెంబర్ 2 (మనం న్యూస్):** తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం చింతపల్లి మండల సమితి సమావేశం సిపిఐ కార్యాలయంలో శనివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యతిథిగా సిపిఐ మండల కార్యదర్శి పోలే వెంకటయ్య హాజరై మాట్లాడుతూ.......... కేంద్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి కుట్ర చేస్తుందన్నారు.ఉపాధి హామీ పనిని పకడ్బందిగా అమలు చేసి రోజువారి వేతనం రూ. 600 ఇవ్వాలని, సంవత్సరానికి 200 రోజులు పని కల్పించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ఇంటి స్థలాలు ఉండి ఇల్లు నిర్మించుకోవడానికి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలనీ డిమాండ్ చేశారు. రాజకీయ పార్టీల కతీతంగా దళితులందరికీ దళిత బంధు ఇవ్వాలన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి బీసీకి బీసీ బందు అందివ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# 18 సంవత్సరాల నిండిన వారందరూ ఓటర్ల జాబితాలో ఉండేటట్లు చూడాలి

## – రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వికాస్ రాజ్




**నల్గొండ– సెప్టెంబర్ 2( మనం ప్రతినిధి ) :** 18 సం. లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో ఉండే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు.శనివారం నాడు హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, ఎన్నికల విభాగం అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ రాష్ట్రంలో 18 సంవత్సరాలు వయసు నిండిన ప్రతి ఒక్కరు తమ వివరాలు నమోదు చేసుకుని ఓటు హక్కు పొందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, 2వ ఓటరు జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమంలో భాగంగా గత నెల 21 నుండి ఈ నెల 19 వరకు నిర్వహిస్తున్న నూతన ఓటరు నమోదు, ఓటర్ జాబితా మార్పులు, సవరణలు, తొలగింపుల కొరకు ఫారం 6, 7 ,8 ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించడం జరుగుతుందని తెలిపారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటర్ నమోదు శిబిరాలను పర్యవేక్షించడం జరుగుతుందని, పి వి టి జి లు, ట్రాన్స్ జెండర్లు, దివ్యాంగులు, ఆదివాసిలు తమ వివరాలు నమోదు చేసుకునే విధంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు, సూపర్వైజర్లు ఇంటింటికి తిరుగుతూ ఓటరు నమోదుపై అవగాహన కల్పించడం జరుగుతుందని, వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. కళాశాలల విద్యార్థుల వయసు అర్హత గల వారిని గుర్తించి వివరాలు నమోదు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జనాభా నిష్పత్తి, లింగ నిష్పత్తి ప్రకారంగా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, దివ్యాంగ ఓటర్లకు ప్రత్యేక మార్కింగ్ చేయడం జరుగుతుందని, తప్పులు లేని స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించడంపై చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ విడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ లు జే. శ్రీనివాస్, హేమంత్ కేశవ్ పాటిల్,

# పద్మశాలీ శంఖారావం విజయవంతం చేయాలి

**ఆత్మకూర్(ఎం), సెప్టెంబర్ 2 (మనం న్యూస్) :** అఖిలభారత పద్మశాలి సంఘం మరియు తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 3న హైదరాబాదులోని సరూర్ నగర్, ఎల్బీనగర్ ఇండోర్ స్టేడియంలో జరుగనున్న పద్మశాలి శంఖారావంని విజయవంతం చేయాలని పద్మశాలి సంఘము మండల అధ్యక్షులు ఎలగందుల మహేష్ కోరారు. ఈ పద్మశాలి శంఖారావమునకు ఆత్మకూరు మండలం నుండి పద్మశాలి సోదరులందరూ ప్రతి ఇంటి నుండి ప్రతి ఒక్కరూ హాజరు కావలని, పద్మశాలి రాజకీయ శూన్యతను పోగొట్టడానికి తగిన ప్రాధాన్యత కల్పించుటకు, చట్టసభలో మన వాణి వినిపించడానికి, చేనేత సంక్షేమ అభివృద్ధి కొరకు, పద్మశాలీయుల ఐక్యత కొరకు ఆత్మీయ పద్మశాలి శంఖారావం జరుగనుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘము జిల్లా కార్యదర్శి సుల్తాన్ పురుషోత్తం, మండల ప్రధాన కార్యదర్శి గాడిపల్లి ఉదయ్, పట్టణ అధ్యక్షుడు నోముల యాదగిరి, పొడుగు వెంకటేశ్వర్లు, చందు, కృష్ణహరి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# నాగార్జునసాగర్ ఎడమకాలువకు సాగునీటిని విడుదల చేయాలని ధర్నా

**హుజూర్నగర్,సెప్టెంబర్2,మనంన్యూస్:** నాగార్జునసాగర్ ఎడమ కాలువకు సాగునీటిని విడుదల చేయాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ అనుబంధ కిసాన్‌సెల్ ఆధ్వర్యంలో శనివారం ఆర్డివో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లిఖార్జున్, ఐఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న, కిసాన్‌సెల్ అధ్యక్షులు పులిచింతల అంజిరెడ్డిలు మాట్లాడుతూ.... సాగర్ అయకట్టు పరిధిలో బోర్లు, బావుల క్రింద వేసుకున్న పంటపొలాలు ఎండిపోతున్నాయని త్రాగునీటికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే స్పందించి ఎడమకాల్వకు నీటిని విడుదల చేయాలని కోరారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో 510అడుగుల నీరు ఉన్నప్పుడు సాగునీటిని విడుదల చేశారని ప్రస్తుతం 530అడుగులున్న త్రాగునీటి అవసరాలకు సైతం నీటిని విడుదల చేయకపోవడం దురదృష్టకరమన్నారు. తక్షణమే సంబంధిత అధికారులు, ప్రభుత్వం స్పందించి సాగు, త్రాగునీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సాముల శివారెడ్డి, ఎండీ . నిజాముద్దిన్, కస్తాల శ్రావన్‌కుమార్, రాజానాయక్, గల్లా వెంకటేశ్వర్లు, బాచిమంచి గిరిబాబు, ముశం సత్యనారాయణ, కుక్కడపు మహేష్, ఎడవెల్లి వీరబాబు, రేపాకుల కోటయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఓరుగంటి రాములు మరణం చాలా బాధాకరం

## – ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి

**నల్గొండ –సెప్టెంబర్ 2 (మనం న్యూస్ ) :** బిజెపి సీనియర్ నాయకులు ఓరుగంటి రాములు మరణించడం చాలా బాధాకరమని ఎమ్మెల్యే క భూపాల్ రెడ్డి అన్నారు.శనివారం సురక్ష హాస్పిటల్ లోవారి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఓరుగంటి రాములు తమకు మంచి మిత్రుడు అని నల్లగొండ ఓ మంచి నాయకుడిని కోల్పోయిందని, రోడ్డు ప్రమాదం ల్లో వారు మరణించడం తనను తీవ్రంగా కలచివేసిందన్నారు, ఈమధ్యే వారు తమ నివాసానికి వచ్చి తనను కలిసిపోయారన్నారు .వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, కౌన్సిలర్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వట్టిపల్లి శ్రీనివాస్ తదితరులు వెంట ఉన్నారు.

# సీఎం సహాయ నిధి ఆపదలో అండ..!

## – ఎన్ బీఆ ర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 02 (మనం న్యూస్) :** సీఎం సహాయనిధి ఆరోగ్యపరంగా ఆపదలో ఉన్న వారికి ఆర్థిక సహాయం అందించి అండగా నిలుస్తోందని ఎన్ బీ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ అన్నారు. మిర్యాలగూడ మండలం ఉట్లపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస చారి గడిచిన కొన్ని రోజులుగా హెల్త్ ఇష్యూ తో బాధపడుతూ నిమ్స్ లో చేరారు. స్థానిక బీ ఆర్ ఎస్ నేతలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు రాగా సీఎం సహాయ నిధి నుంచి రూ. 2.50 లక్షల ను శాంక్షన్ చేశాడు. ఈ మేరకు శనివారం సిద్ధార్థ స్థానిక క్యాంప్ ఆఫీస్ లో ఎల్ ఓ సి లెటర్ ను బాధిత ఫ్యామిలీకి అందజేశారు. అదేవిధంగా తాళ్లగడ్డ 2వ వార్డు వాసి శంకర్ కు రూ. 36 వేల ఎల్ వో సిసీ అందజేశారు.కార్యక్రమములో బి ఆర్ ఎస్ పార్టీ పట్టన ఉపాధ్యక్షులు బాసాని గిరి, బి.ఆర్.ఎస్ నాయకులు పొట్ల వెంకటేశ్వర్లు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ స్కూల్ అడ్మిషన్స్ గడువు ఈనెల21 పొడగింపు

**జాజిరెడ్డిగూడెం, సెప్టెంబర్02(మనం న్యూస్):**

తెలంగాణ ఓపెన్‌స్కూల్ సోసైటి ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ ఓకే సంవత్సరంలో పూర్తి చేయుటకు గాను తెలంగాణా ప్రభుత్వం చదువు మద్యలో మాని వేసిన వారు ఇంటి వద్ద ఉండి 10వ తరగతి ఇంటర్ పూర్తి చేయుటకు మరోక సదావకాశం కల్పిచిందని ఈనెల 21 సెప్టెంబర్–2023వరకు అపరాద రుసుంతో పొడగించనైనదని స్టడీ కోఆర్డినేటర్ జెల్లా ప్రసాద్, అసిస్టెంట్ కోఆర్డినేటర్ సైరెడ్డి మల్లారెడ్డిలు

# ఘనంగా పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు





**హుజూర్నగర్,సెప్టెంబర్2,మనంన్యూస్:** జనసేన అధినేత పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్ జన్మదినం సందర్భంగా జనసేన పార్టీ నాయకులు గాజనబోయిన సైదులు యాదవ్, ఎస్‌కే. హసన్‌మీయాల ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేకపూజలు, హోమం అనంతరం స్థానిక ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... జనసేన పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారంలోకి రావాలని మా అభిమాన హీరో పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావాలని కోరుతూ అశేష అభిమానుల మధ్య భారీ కేక్‌ను కట్ చేశారు. పట్టణంలో జనసేన జెండాలతో బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, పవన్‌కళ్యాణ్ అభిమానులు శీలం నాగరాజు, బునగంటి రాజు, రామిశెట్టి తేజ, సత్యనారాయణ, వినాయకరావు, ఫయాజ్, విజయ్, ఉదయ్, భరత్, అల్లావుద్దిన్, శ్రీను, నాగరాజు, మధు, శివ, నాగరాజు, జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

**జనచైతన్య ట్రస్ట్ సహకారంతో రక్తదానం....**
జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ జన్మదిన సందర్భంగా జనచైతన్య ట్రస్ట్ సహకారంతో పట్టణంలో పవన్‌కళ్యాణ్ అభిమానులు రక్తదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జనచైతన్య ట్రస్ట్ సభ్యులు పినపరాళ్ళ వంశీ, పారా సాయి, శివ, కిరణ్‌సాయి, రాంబాబు, జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.